నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 14 అక్టోబర్ 2025
పేజీలు 8





# జోగి జోగి రాసుకున్నా బూడిద ఎవరికో!







-నకిలీ మద్యం నిందితుడి నోట సంచలన విషయాలు,,,

-జోగి రమేష్ ప్రోత్బలంతోనే నకిలీ మద్యం అంటూ వాంగ్మూలం,,

-అటు నుండి ఇటు నుండి అటు తిరుగుతున్న నకిలీ మద్యం,,

-ఎవరి మెడకు చుట్టుకుంటుందో?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జోగి జోగి రాసుకుంటే బూడిద రాలిందన్నట్లు సామెత లాగా నకిలీ మద్యం కేసు ఇప్పుడు జోగి రమేష్ వైపు యూ టర్న్ తీసుకుంది. మొన్నటి వరకు మద్యం కేసులో వైసీపీ ఎంపీ జైలు పాలు అయితే ఆయన బెయిల్ పై విడుదలైన వెంటనే తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలు చెరువులో నకిలీ మద్యం భారీగా బయటపడటంతో ఒక్కసారిగా వైసిపి వారు ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పైనే ఆరోపణలు చేస్తూ రోడ్డెక్కారు. అయితే వెంటనే నకిలీ మద్యం కేసులు ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం ఉన్నవారు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే విదేశాల్లో ఉన్న నిందితులను అరెస్టు చేసి విచారణ చేయాలని జారీ చేశారు. అయితే నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు గా ఉన్న జనార్ధన్ రావు అరెస్టు తర్వాత ఆయన విచారణలో వెల్లడించిన విషయాలు చూస్తే తిరిగి నకిలీ మద్యం కేసు వైసిపి మెడకు చుట్టుకునేలా కనిపిస్తున్నాయి. పోలీసుల విచారణలో జనార్ధన్ రావు కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించేందుకే వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ తనను నకిలీ మద్యం తయారు చేసేలా ప్రోత్సహించారని, ఆయన ఆదేశాలతోనే తాను ముందుగా ఇబ్రహీంపట్నంలో తయారు చేయాలనుకున్న, ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువులో ఏర్పాటు చేయాలని కోరడంతో మొలకలు చెరువులో నకిలీ మద్యం తయారీ ప్రారంభించినట్టు తెలియజేయడం, వైసిపి గవర్నమెంట్ లో పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారు చేశామని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆపివేసినా తిరిగి జోగి రమేష్ ఆదేశాలతో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేశామని, పథకం ప్రకారమే తనను విదేశాలకు పంపించి తాను లేని సమయంలో ఇక్కడ నకిలీ మద్యాన్ని పట్టించి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు వైసిపి నాయకుడు జోగి రమేష్ ఇలా వ్యవహరించారని జనార్ధన్ రావు చెప్పడంతో ఇప్పుడు నకిలీ మద్యం కేసు అనేక నాటకీయ పరిణామాల మధ్య రాష్ట్ర రాజకీయంలోనే సంచలన విషయంగా మారింది. మరి గత కొన్ని రోజులుగా నకిలీ మద్యం సంఘటన చూపి ప్రభుత్వాన్ని ఒక ఆట ఆడుకున్న వైసిపి ఇప్పుడు జనార్ధన్ రావు ఇచ్చిన స్టేట్మెంట్ గనుక సాక్షాలతో సహా నిరూపిస్తే మాత్రం వైసిపి గడ్డుకాలం తప్పదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**జోగి జోగి రాసుకుంటే బూడిద మిగిలేది ఎవరికి?**

అటు వైసిపి జోగి,ఇటు టిడిపి జోగి రాసుకుంటే బూడిద మాత్రం ఇరు పార్టీల ప్రతిష్టకు అంటింది. ఒకరు ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించాలని ఆదేశాలు ఇచ్చారని ప్రధాన నిందితుడు చెప్పడం, ఇంకొకరు సొంత పార్టీకి ఇబ్బంది కలుగుతుందని తెలిసినా తప్పటడుగు వేయడంతో ఇద్దరు జోగిలు చేసిన చర్యల వల్ల రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా రాజకీయ సంఘర్షణ జరగడంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు నకిలీ మద్యం ఎప్పుడు మొదలైంది, ఎక్కడ మొదలైంది, ఎవరి ప్రోత్బలంతో మొదలైంది, ఎవరు ఈ వ్యాపారాన్ని ప్రారంభించారు, ఎవరు ఆదేశాలు ఇచ్చారు, ఎవరు ఎవరిపై రాజకీయంగా అనగదొక్కాలని ప్రయత్నాలలో భాగంగా ఈ నకిలీ మద్యాన్ని తయారు చేశారు అని అన్ని అంశాలను

మిగతా 2లో



# మల్లన్న సేవ పూర్వ జన్మ సుకృతం

-శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పోతుగుంట

-భారీగా హాజరైన కాషాయం సైనికులు,భక్తులు,,,

-భక్తుల సేవలతో పాటు, పుణ్య క్షేత్రం అభివృద్ధి కృషి చేస్తా

-పోతుగుంట రమేష్ నాయుడు,,

**రాజంపేట,మేజర్ న్యూస్:** శ్రీశైలం మల్లన్న సేవ చేసే అదృష్టం కలగడం తన పూర్వజన్మ సుకృతమని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. సోమవారం శ్రీశైలంలోని చంద్రావతి కళ్యాణమండపం నందు శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, ఏ ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం చైర్మన్ గా పోతుగుంట రమేష్ నాయుడు చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యదర్శి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాతంగి పీఠాధిపతి

మిగతా 2లో




# జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదా

-ప్రతి దుకాణం ముందు జిఎస్టి తగ్గింపు వివరాలు ఉంచాలి,,,

-జీఎస్టీ తగ్గింపుతో ప్రతి నిరుపేద కుటుంబానికి 6000 నుండి 15వేల వరకు ఆదా

-ప్రజా సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం,,

-జీఎస్టీ అవగాహన సదస్సులో రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** జిఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన జిఎస్టి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కనీసం 6000 రూపాయల 15000 వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com






## శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యురాలికి సత్కారం

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యురాలుగా నియమితులైన పెనగలూరు హైమావతిని ప్రభుత్వ విప్ , కడప ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు సత్కరించారు బోర్డు సభ్యురాలుగా ఎంపికైన తర్వాత ఆమె తన భర్త పెనగలూరు శ్రీనివాసులతో కలసి ఎమ్మెల్యేను కలసి పుష్పగుచ్చం అందించారు ఈ సందర్భంగా వారు హైమావతిని సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇంటర్న్‌షిప్‌కి ఎంపికైన ఆదిత్య కళాశాల విద్యార్థులు

### - అభినందించిన కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమ వారం బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హెచ్.ఎం.జి టెక్నాలజీస్ ఇంటెన్షిప్ కొరకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ విభాగాల నుండి 5 మంది విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కు ఎంపికైనట్లు,వీరికి నెలకు రూ.15 వేలు ఇంటెన్షివ్ స్టైఫండ్ ఇవ్వబడుతుందని హెచ్.ఎం.జి టెక్నాలజీస్ సంస్థ తెలిపింది.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఎన్నో కొత్తకొత్త టెక్నాలజీలను కృషితో పట్టుదలతో నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ సి.మనోజ్ కుమార్,వివిధ విభాగాల విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మకు వినతి పత్రం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం కొండమాచపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ శివ నారాయణ గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శికి రికార్డులు అప్పజెప్పకుండా పంచాయతీ కార్యాలయం తాళాలు తన దగ్గరే ఉంచుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని రాజంపేట పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి అధ్యక్షుడు ఆలూరు వెంకటసుబ్బయ్య ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మకు సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. అక్టోబర్11వ తేదీ న 104 వైద్య సేవలందించేందుకు వచ్చిన వైద్య సిబ్బందికి పంచాయతీ కార్యాలయం తాళాలు ఇవ్వకుండా వైద్య సిబ్బందిని ఇబ్బంది పడేలా చేశారు. అంతేకాకుండా డ్వాక్రా సంఘాలను పంచాయతీ కార్యాలయంలో సమావేశాలు జరుపుకోనివ్వడం లేదు గతంలో పలుమార్లు. %జూా=ఇ.ఖవీ=%. ప్రసాద్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు వెంటనే పంచాయతీ సర్పంచి నుండి పంచాయతీ కార్యదర్శికి రికార్డులను పంచాయతీ కార్యాలయం తాళాలను అప్పగించాలని తెలిపారు లేనియెడల ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు.

## సబ్సిడీ డ్రోన్ రైతులకు పంపిణీ..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వద్ద సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించే ఆర్ కె వి వై పథకంలో భాగంగా సోంపల్లి రైతు భరోసా కేంద్రంకు చెందిన ఐదు మంది సభ్యులతో ముత్యాలమ్మ డ్రోన్ గ్రూప్ కు రైతులు ఉపయోగించే ఎరువులు పురుగుల మందులు పిచికారి చేయడానికి ప్రభుత్వం అందించే 80% సబ్సిడీతో రైతులకు మంజూరు చేసిన డ్రోన్ ను పంపిణీ చేశారు. అనంతరం డ్రోన్ టెక్నీషియన్ రైతులకు డ్రోన్ వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదా

(మొదటి పేజీ తరువాయి)ఎదుట తగ్గించిన జిఎస్టి ప్రచురించాలని, అలాగే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి జీఎస్టీ లో ఉన్న తేడాను వివరించాలని,ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జిఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదా ను తెలుసుకోవాలని, ప్రజా సంక్షేమం కోసం నిత్యం తపిస్తూ పాటుపడుతున్నది కూటమి ప్రభుత్వమే అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, జీఎస్టీ స్పెషలాఫీసర్ నాగేంద్ర, రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దార్ పీర్ మున్నిసా, మునిసిపల్ కమిషనర్, శ్రీనివాసులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు,




తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.

## మల్లన్న సేవ పూర్వ జన్మ సుకృతం

**(మొదటి పేజీ తరువాయి)** రవీంద్ర స్వామి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం పార్టీ సేవకు పని చేస్తున్న పోతుగుంట రమేష్ నాయుడు కి ఇంత పెద్ద గొప్ప అవకాశం రావడం చాలా శుభ పరిణామం అని శుభాకాంక్షలు తెలియజేశారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా పాలకమండలి పని చేయాలని వారు సూచించారు.

### శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

శ్రీశైలం మల్లన్న దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ గా శక్తి వంచన లేకుండా ఆలయ ప్రతిష్ట మరింత పెంచేలా, సనాతన ధర్మాన్ని కాపాడెలా, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి శ్రీశైల దర్శనం మహాభాగ్యం అనేలా శక్తి వంచన లేకుండా పనిచేస్తారని నూతన చైర్మన్ పోతుగుంట




రమేష్ నాయుడు తెలియజేశారు.తన పై నమ్మకం తో ఇచ్చిన ఇంత పెద్ద అవకాశాన్ని చిత్త శుద్ధి తో పని చేసి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు అభిమానులు విచ్చేశారు. కార్యక్రమానంతరం వారికి ఘనంగా సన్మానించడం జరిగింది.

## జోగి జోగి రాసుకున్నా బూడిద ఎవరికో!

**(మొదటి పేజీ తరువాయి)**తఅధికారులు స్పష్టమైన ఆధారాలతో బయట పెట్టగలిగితే మాత్రం తప్పు చేసిన వారితోపాటు వారికి అండగా ఉన్న పార్టీ భవిష్యత్తు కూడా ఆంధ్ర రాష్ట్రంలో ఉండే పరిస్థితి ఉండదనీ పలువురు తెలియజేస్తున్నారు.

మొత్తానికి నకిలీ మద్యం కేసు లో చోటుచేసుకుంటున్న లిస్టులు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలో కూడా ఉండవని, ఇప్పుడు జనార్ధన్ రావు ఇచ్చిన ట్రీట్మెంట్ ఆధారంగా మరింత లోతుగా విచారణ జరిపిస్తే మాత్రం ఆంధ్ర రాష్ట్రంలో సంచలన రాజకీయ ప్రకంపనలు నమోదయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనీ పలువురు రాజకీయ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

## ఏకతాటిపైకి సుందుపల్లె తెలుగు తమ్ముళ్లు

### -తెలుగుదేశం పార్టీలో ఒకటే వర్గం ఒకటే కుటుంబం

### -చమర్తిని ఘనంగా సన్మానించిన సుండుపల్లె తెలుగు తమ్ముళ్లు,



**రాజంపేట ,మేజర్ న్యూస్:** సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుండుపల్లె టిడిపి నాయకులు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి దృశ్యాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించిన సుండుపల్లె ముఖ్య నాయకులు మరియు తెలుగు తమ్ముళ్లు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు విషయాలపై నాయకులకు పలు సూచనలు చేసి పార్టీలో అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు విద్య, వైద్య, ఉద్యోగాలు, జిఎస్టి తగ్గింపు, రోడ్లు, ఇండ్లు ఇంకా మరెన్నో కార్యక్రమాలను వారికి తెలియజేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సుండుపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుండుపల్లె టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.టి డిగ్రీ కళాశాలలో ముగిసిన ఎన్.సి.సి సెలక్షన్స్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 2025 - 26 సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్.సి.సి క్యాడెట్ల సెలక్షన్ జరిగింది. చిత్తూరుకు చెందిన 35వ బెటాలియన్ నుండి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి.మోనిశ్, లెఫ్టినెంట్ కల్నల్ లోగనాథన్ ఆధ్వర్యంలో సుబేదార్ వెట్రాయన్ కళాశాలకు విచ్చేసి దగ్గరుండి ఎన్.సి.సి క్యాడెట్ల సెలెక్షన్స్ నిర్వహించారు.సెలక్షన్లకి హాజరైన విద్యార్థుల్లో 22 మందిని ఎంపిక చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి, ఎన్.సి.సి.సీటిఓ డాక్టర్ జి.చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించండి

-ఎస్సై నరసింహారెడ్డి



**వీరబల్లి మేజర్ న్యూస్ :** డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించండి వాహనాదారులు నడిపే వారు తప్పక జాగ్రత్త లు పాటించి నడిపేతే ప్రమాదాలు తగ్గుతాయని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి,నడవడానికి 2 సంవత్సరాలు, స్కూల్కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్ళికోసం 25 నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సంద ర్భాలలో వేచి ఉంటాము, కానీ... ఓవర్ టేక చేసే సమయంలో.. వాహనాలు నడుపుతు న్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నారు, తర్వాత తప్పిపోయి ఏమన్నా ప్రమాదం జరిగితే ఆసుపత్రిలో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సం వత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి ఉం టుంది. కాబట్టి కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటు న్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో.. దయచేసి సరైన వేగం, సరైన దిశలో నియమాలను పాటిస్తూ.. హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగామీగమ్యాన్ని చేరు కోండి. మీకోసం, మీయొక్కకుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటా రని మరవకండి.. జాగ్రత్తగా వెళ్ళండి.. ఎస్సై నర్సింహారెడ్డి తెలిపారు.



# అలరించిన నమూనాల ప్రదర్శన



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం,దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నమూనాల ప్రదర్శన ఎంతగానో అలరించింది.పరిసరాల విజ్ఞానం మన అవయవ వ్యవస్థ పాఠ్య అంశములో భాగంగా అంతర్గత అవయవాలు అయిన ఊపిరితిత్తులను బెలూన్,స్ట్రా తోను, అస్థి పంజర నమూనాను దూది పుల్లలు, అగ్గి పుల్లల తోను, మూత్ర పిండాలను తలుకులు,చిక్కుడు గింజలతోను, నాడీ వ్యవస్థను రంగుల ఉన్ని దారాలతోను, గుండెను వివిధ రంగులతోను, జీర్ణ వ్యవస్థను వంట దినుసులతోను, విద్యార్థులు చూడ ముచ్చటగా తయారు చేశారు.ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ ఇలా నమూనాలు పిల్లలచే చేయించడం వల్ల..వారి జీవిత కాలం అలాగే గుర్తుండి పోతాయని,సులువుగా విషయవగాహన అవుతుందని అన్నారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా నమూనాలు తయారు చేసినందుకు బహుమతులు అందించారు.

# నూతన సింగిల్ విండో చైర్మన్‌ని సన్మానించిన నాయకులు



**సిద్దవటం మేజర్ న్యూస్:** సోమవారం మధ్యాహ్నం మాధవరం 1 గ్రామంలోని పలువురు టిడిపి నాయకులు స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఆధ్వర్యంలో సిద్దవటం మండలానికి నూతనంగా నియమితులైన డిసిసిబి చైర్మన్ సింగల్ విండో,సిద్దవటం మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు కు శాలువా కప్పి స్వీట్లు తినిపిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ రామానాయుడు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన తన తోటి సహచర టిడిపి నాయకులు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్దవటం మండల డిసిసి బ్యాంక్ పరిధిలోని రైతులకు కూటమి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సాధ్యమైనంత వరకు తన సేవలు తప్పకుండా చేస్తానని, అందరమూ కృషిచేసి తెలుగుదేశం పార్టీని,కూటమి ప్రభుత్వాన్ని ఉన్నతమైన స్థానంలోకి తీసుకొని పోయే విధంగా దోహదపడాలని తెలియజేశారు. మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి స్టేట్ డైరెక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ దారపునేని దశరథ రామానాయుడు వంటి వారికి వారి సేవలను గుర్తించి కూటమి ప్రభుత్వం మండల సింగిల్ విండో చైర్మన్ గా నియమించడం హర్షనీయమన్నారు. పార్టీని కష్టకాలంలో నడిపిస్తూ ఎనలేని సేవలు అందించిన మండల క్లస్టర్ ఇంచార్జ్ ఇదే విధంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. మాధవరం లోని మురళి రాయల్ వినూత్నంగా చైర్మన్ కు రుద్రాక్ష మరియు బిర్యానీ ఆకు మొక్కలను అందివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాదవరం 1 నుంచి టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు షేక్ కమల్ బి, టిడిపి సీనియర్ నాయకుడు బండి ఓబులేసు, మాధవరం యూనిట్ ఇంచార్జ్ పెగడ హరి ప్రసాద్, గ్రామ కమిటీ టిడిపి ప్రధాన కార్యదర్శి మురళి రాయల్, బూత్ ఇంచార్జ్ జానపాటి సుబ్బరాయుడు తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారుల సేవలు అభినందనీయం







**వీరబల్లి మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారుల సేవలు అభినందనీయమని ప్రిన్సిపాల్ అజంతుల్లా అన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లి నందు సామాజిక సాధికారిక సర్వే ఇంటింటికి వెళ్లి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది పైబడి పాల్గొని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి యజమాని యొక్క వివరాలు వారి విద్యా అర్హతలు సంవత్సరాదాయం పంటల మీద పెట్టుబడి దిగుబడి కుటుంబంలోని పిల్లల విద్యా అర్హతలు ఉద్యోగాలు ప్రభుత్వం నుంచి అందేటటువంటి ప్రభుత్వ పథకాలు, పథకాలు అందక పోవడంలో ఏవైనా లోపాలు వంటి అన్ని సమగ్ర విషయాలను సేకరించడం జరిగింది.గ్రామంలో అవసరమైన సేవలపట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్,రఘురామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.


# పారిశుధ్య కార్మికుల కు న్యాయం చేయండి : తహసిల్దార్ కోరిన అమీర్



**నందలూరు మేజర్ న్యూస్:** 2014 అప్పటి ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇంటి స్థలాల కొన్నింటిని వెన్నకు తీసుకోవడం జరిగింది అని జిల్లా వక్ఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ సోమవారం తహసిల్దార్ అమరేశ్వరి నీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నారాయణ రాజు పేట గ్రామం లో పంచాయతీ అపని చేసే పారిశుధ్య కార్మికులకు అక్కడ ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, తర్వాత మళ్లీ వారికి నల్లతిమాయ పల్లి నందు ఇస్తామని మార్చడం జరిగిందని , దానిని వారు తిరస్కరించడం తో వారికి కేటాయించిన పాత స్థలాలు ఇవ్వడానికి మాకు అనుమతులు లేవని అప్పటి తహసిల్దార్ ఉదయ్ శంకర్ రాజు తెలిపారు. మేము ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్ కి అర్జీ ఇచ్చాము అని వెంటనే స్పందన కలెక్టర్ ముందు ఇచ్చిన వారికి స్థలాలు ఇవ్వడం జరిగిందని, అప్పటి నుండి ముగ్గురు తహసిల్దార్ మారడం తో కలెక్టర్ ఆదేశాల ప్రక్కన పడ్డాయి అని ఆయన ప్రస్తుత తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. మీరైనా పారిశుధ్య కార్మికుల కు కలెక్టర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరడం జరిగిందన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కును పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక రంగనాల పేటకు చెందిన ఉంగరాల నాగేంద్రరావుకి రూ.51,310/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి.కోడూరు పట్టణం కు చెందిన ఉంగరాల నాగేంద్రరావు గారికి రూ.51,310/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్వగృహం వద్ద ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ %ద% కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూలి, "ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం అండగా ఉండటం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి గారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు చేయూత అందిస్తున్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వం సహాయం చేరేలా కృషి చేస్తున్నాం అన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల ఆరోగ్య భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఈ సహాయం బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం, ఆర్థిక బలాన్ని అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com





## నూతన ఉపాధ్యాయులు విధులలో చేరిక

**కె వి పల్లి మేజర్ న్యూస్:** 2025 మెగా డీఎస్సీ నందు ఎంపిక అయి ఉపాధ్యాయులు మండలానికి కేటాయించబడిన 9 మంది ఉపాధ్యాయులు సోమవారం విధులలో చేరారు. కె వి పల్లి మండల విద్యా శాఖాధికారి -1 పి.రెడ్డి భాష , మండల విద్యా శాఖాధికారి -2 డి.సుబ్రమణ్యం రెడ్డి లు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు నూతన ఉపాధ్యాయులు ను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైన, ఉన్నతమైనదని, నిబద్ధతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను అందిస్తే విద్యార్థులు ఆ ఉపాధ్యాయుడిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని అన్నారు.నూతన ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించుకొని ఉత్తమ బోధనను అందించాలని మండల విద్యా శాఖాధికారులు ఆకాక్షించారు.

## అనధికారిక లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోకపోతే చర్యలు తప్పవు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న అనధికారిక లేఔట్లను యజమానులు క్రమబద్ధీకరించుకోకపోతే చర్యలు తప్పవని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి కృష్ణ సింగ్ హెచ్చరించారు. సోమవారం రాజంపేట మండలంలోని గుండ్లూరు, అనంతరాజుపురం, మన్నూర్, రాజంపేట, ఊటుకూరు, తాళ్లపాక, పెద్దకారాంపల్లి గ్రామాల్లో పర్యటించి అనధికార లేఔట్ లో స్థలాలు తీసుకున్న యజమానులు ప్రభుత్వానికి నిబంధనలు మేరకు డబ్బులు చెల్లించి వాటిని ఎల్ఆర్ఎస్ స్కీం కింద క్రమబద్ధీకరించుకోవాలని యజమానులకు తెలియజేశారు. అనధికారక లేఅవుట్లో ప్లాట్ కొన్న ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమబద్ధీకరించుకొని వారికి చట్ట ప్రకారంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అనధికారిక లేఅవుట్లు ఇతర విషయాలపై అందరూ పంచాయతీ కార్యదర్శులతో ఆయన చర్చించారు. ప్లాట్ కలిగిన 1000కి పైబడిన యజమానులు అందరూ ఈనెల 23వ తేదీ లోగా పదివేల రూపాయలు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అలా చేసుకోని ఎడల లేఔట్ లోని హద్దు రాళ్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేపీవో లక్ష్మీనారాయణ , ప్లానింగ్ కార్యదర్శి మునియ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** ఏపీ మోడల్ స్కూల్ చిన్నమండెం లో జరిగిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ వాలీబాల్ ఎంపికలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని వై.సంధ్య సెకండ్ ఇయర్ బైపిసి అత్యధిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో జరిగే పోటీలకు ఎంపికైంది. ఈ ఎంపికల పట్ల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి, అధ్యాపక బృందం, పిడి నీలకంఠ రావు హర్షం వ్యక్తం చేశారు.



## అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో పి.సి.బి. రూపకల్పన శిక్షణా కార్యక్రమం ప్రారంభం




**రాజంపేట,మేజర్ న్యూస్:** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ బి.టెక్ ఈ.సి.ఇ. విద్యార్థుల కోసం "పి.సి.బి. రూపకల్పన మరియు అభివృద్ధి" పై ఒక వారం పాటు శిక్షణా కార్యక్రమం అక్టోబర్ 13, 2025 నుండి ప్రారంభమైంది. మొదటి రోజు ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ, విభాగాధిపతి డాక్టర్ జె. చిన్నబాబు, మరియు వనరుల నిపుణులు వెంకట సుమంత్ (ఎస్.వి. టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, నెల్లూరు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పి.సి.బి. (ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు) రూపకల్పన మరియు అభివృద్ధి అనేది ఎలక్ట్రానిక్స్ రంగంలో అత్యంత కీలకమైన భాగం. ఆధునిక పరికరాలు, ఆటోమేషన్ వ్యవస్థలు, రోబోటిక్స్, మరియు స్మార్ట్ పరికరాల్లో ఉపయోగించే సర్క్యూట్ల రూపకల్పనకు పి.సి.బి. రూపకల్పన పరిజ్ఞానం అత్యవసరం. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రాయోగికంగా సర్క్యూట్ రూపకల్పన, అనుకరణ, మరియు తయారీ విధానాలను నేర్చుకుంటారు. వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి మాట్లాడుతూ ు "ఇలాంటి ప్రాయోగిక శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించి పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుంది" అన్నారు.ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ మాట్లాడుతూ ు "పి.సి.బి. రూపకల్పన వంటి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలి" అన్నారు.విభాగాధిపతి డాక్టర్ జె. చిన్నబాబు మాట్లాడుతూ ు "ఇ.సి.ఇ. విద్యార్థులు సిద్ధాంత పరిజ్ఞానంతో పాటు దాన్ని ఆచరణలోకి తేవడం నేర్చుకోవాలి. ఈ శిక్షణా కార్యక్రమం ఆ దిశగా ఒక విలువైన అవకాశం" అన్నారు.వనరుల నిపుణుడు వెంకట సుమంత్ మాట్లాడుతూ ు "పి.సి.బి. రూపకల్పనను ప్రాయోగికంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ప్రాజెక్టులు, స్టార్టప్లు మరియు పరిశ్రమల్లో విస్తృత అవకాశాలు పొందగలరు" అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక వారం పాటు కొనసాగుతుంది. కార్యక్రమ సమన్వయకర్తలుగా వై. పవన్ కుమార్ రెడ్డి, శ్రీమతి ఎం. తేజస్వి, శ్రీ పి. రమేష్ బాబు, ఎస్. ఎం. డి. ఫయాజ్ బాషా వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డాక్టర్ సీ. హెచ్. నాగరాజు మరియు ఇతర అధ్యాపకులు హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైనందుకు విద్యార్థులు మరియు అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు

**-ఆడబిడ్డల తాళిబొట్లు తెంచొద్దు**

**-కల్తీ మద్యం తయారీని అరికట్టాలి**

**-కల్తీ మద్యానికి వ్యతిరేఖంగా రాయచోటిలో ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించిన మహిళలు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని కూటమి ప్రభుత్వంపై మహిళలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తంచేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు రాయచోటిలో కల్తీ మద్యానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేపట్టి, కల్తీ మద్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలంటూ ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్, పట్టణ అధ్యక్షురాలు నాజనీన్ లు మాట్లాడుతూ టి డి పి నేతల కనుసన్నల్లోనే కల్తీ మద్యం తయారుచేసి,నేరుగా హోటళ్ళ,దాబాలు, రోడ్డు ప్రక్కన చిన్న అంగళ్లలో సైతం అమ్మకాలు చేపట్టడం దారుణమన్నారు.కల్తీ మద్యం తయారీతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ కూటమి నేతలపై వారు ధ్వజమెత్తారు. కల్తీ మద్యాన్ని ఓ కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసుకునేలా కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తోందని వారు మండిపడ్డారు. కల్తీ మద్యం వల్ల ఇప్పటికే ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకున్నారని, ఎంతో మంది అనారోగ్యం బారిన పడ్డారని వారు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు.కల్తీ మద్యం తయారీపై ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని, ఆడబిడ్డల తాళిబొట్లు తెంచొద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జిల్లా మహిళా కార్యదర్శి సరియా,సభ్యురాళ్లు మాదారబీ,అర్షి,రజియా సుల్తానా,నాయకులు హబీబుల్లా ఖాన్,ఆసీఫుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన ఉప్పరపాటి వెంకటేశ్వరరావుకి రూ.39,084/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి స్వగృహం వద్ద ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ %ఽ% కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం అండగా ఉండటం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి గారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు చేయూత అందిస్తున్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వం సహాయం చేరేలా కృషి చేస్తున్నాం" అన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల ఆరోగ్య భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఈ సహాయం బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం, ఆర్థిక బలాన్ని అందిస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.



## బాబు జగజ్జీవన్ రాం విగ్రహాన్ని ప్రతిష్టించారు.. పట్టించుకోకుండా వదిలేశారు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు లోని ఎల్లమంద రోడ్డు జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల తూర్పు భాగంలో గోడకు ఆనుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాన్ని రెండు సంవత్సరాలకు మునుపు ప్రతిష్టించి పట్టించుకోకుండా వదిలేశారు. సుమారు మూడు సెంట్లు ప్రభుత్వ జాగాలో బేస్మెంట్ వేసి మధ్యలో విగ్రహాన్ని పెట్టారు. ప్రస్తుతం ఆ స్థలం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి విగ్రహం సరిగా కనపడడం లేదు. పీలేరు పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీని ఎక్కడో శివారు ప్రాంతంలో ఈ గ్రహాన్ని ప్రతిష్టించారు. కడప రోడ్డు అయ్యప్పనాయని చెరువులో ఐదు సంవత్సరాలకు మునుపు వెంకటేశ్వర స్వామిఆలయాన్ని అసంతృప్తిగా కట్టి వదిలేశారు. పంచాయతీ కార్యాలయం ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ఎదుట ప్రభుత్వ జాగాలో పట్టణ నడిబొడ్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శాంతి చక్ర ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో 10 సంవత్సరాలకు మునుపు ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతిని ఘనంగా నాయకులు జరుపుతున్నారు. కోటపల్లి క్రాస్ లో స్వామి వివేకానంద విగ్రహాన్ని , మార్కెట్ యార్డ్ కమిటీ ఎదురుగా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని, నాలుగు రోడ్ల కూడలి లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని, పీలేరు సంత గేట్లో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని,ప్రతి సంవత్సరం వారి వారి జయంతి దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు జరుపుకోలేకపోతున్నారు. ఆయన యుక్త వయసులో రాజకీయాలలో ప్రవేశించి ఎంపీగా ఉంటూ తన పరిధిలో ఎస్సీలకు ఎనలేని సేవ చేశారు. వారి సమస్యలపై పార్లమెంటులో పోరాడి బిల్లులను అమలు చేసి ఎస్సీల ఆర్థిక అభివృద్ధి, సామాజిక, విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఉప ప్రధానమంత్రిగా కూడా ఉన్నారు. పీలేరు శివారులో ఉన్న అతని విగ్రహాన్ని విగ్రహం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అంబేద్కర్ వలే అత్యంత వైభవంగా గోడలు కట్టి చుట్టూ కంచె వేసి అతని జయంతిని జరుపుకోవడం మంచిది.

## ప్రణీత్ రాజ్ కుమార్ జన్మదినం సందర్భంగా అన్నదానం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, కొత్తూరు అనిల్ కుమార్ కుమారుడు ప్రణీత్ రాజ్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా, రైల్వే కోడూర్ టౌన్, మామిడి కాయల యార్డు నందు, 200 మందికి చీరలు, 200, బిరియాని ప్యాకెట్స్ పెనగలూరు మండల నాయకుడు అనిల్ కుమార,కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోసాల దేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య ఆధ్వర్యంలో తరువాత కోడూరు రైల్వే స్టేషన్, పేదలకు 50, దుప్పట్లు 50 బిర్యానీలు, పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, రైల్వే కోడూరు నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు కాసల బాలు, శశి, యా రాశి మణికంత, వల్లిమి మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,







# త్వరితగతిన ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్.ఎల్.ఏ. దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికద్వారా వచ్చే ప్రతిఅర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోంద న్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్స్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,ఏడి సర్వే భరత్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు నిబంధనలు పాటించాలని ఇంచార్జ్ అగ్నిమాపక అధికారి వీరభద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఇటీవల జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలన్నారు. దుకాణదారులు అనుమతులు తీసుకుని ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు.అనంతరం వ్యాపారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ ప్రతి షాపుకు మధ్యన మూడు మీటర్ల దూరం ఉండాలని,5 కేజీలు గల రెండు ఫైర్ ఎక్సటింగుశిరీస్ లను, రెండు బకెట్ల ఇసుకను 200 లీటర్ల వాటర్ డ్రమ్ములు రెండు, ప్రతి షెడ్డు జిఐ రేకులతో ఏర్పాటు చేసుకోవాలని, నో స్మోకింగ్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, చిన్నపిల్లలను షాప్ వద్ద ఉంచుకోకూడదని, వాహనాల పార్కింగ్ కొంచెం దూరంగా ఉంచుకోవాలని లైసెన్సుదారులకు సూచించారు.ఈ సమావేశంలో దుకాణదారులు దేవేందర్ రెడ్డి, రెడ్డెప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో విద్యాప్రదాత డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు,పురప్రముఖులు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీ నందుగల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు పుట్టినరోజు వేడుకలు పురప్రముఖులు,విద్యార్థుల తల్లితండ్రులు, అభిమానులు నడుమ అట్టహాసంగా జరిగాయి. సోమవారం విజయభారతి పాఠశాల ప్రాంగణంలో డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దఎత్తున పట్టణంలోని ప్రముఖులు,రాజకీయ నాయకులు,అభిమానులు హాజరై పుష్ప గుచ్ఛాలు అందజేసి,శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పట్టణంలో విజయభారతి విద్యా సంస్థలో పెద్దసంఖ్యలో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవడం జరిగిందని గుర్తుచేశారు.ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి,వారిని సన్మార్గంలో నడిపించి,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత డాక్టర్ ఎన్ సేతు కు దక్కుతుందని కొనియాడారు.ఎప్పుడు చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,ఆయన మాట్లాడే విధానం విద్యార్థుల తల్లిదండ్రులను,విద్యార్థులను ఆకట్టుకోవడం జరుగుతుందన్నారు.ఆర్థికంగా వెనుక బడిన ప్రతిభా వంతులైన పేదలకు,ఉచితంగా విద్యను బోదించడం,పలువురు విద్యార్థులకు అవసరమైన మేరకు రాయితీ ఇవ్వడంతోపాటు ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సమాజిక సేవలో తనవంతు బాధ్యతను పోషిస్తు ఆదర్శంగా నిలిచారని కితాబునిచ్చారు.ఎంతో మంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత డాక్టర్ సేతు సొంతమని కితాబునిచ్చారు.పాఠశాల విద్యార్థులు ప్రతి ఏటా జిల్లా,రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉండటమే డాక్టర్ సేతు పనితీరుకు దర్పణం పడుతాయని పేర్కొన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్ ఎన్.సేతు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపు కోవాలని, వారికి కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సు లు ఎల్లప్పుడు మెండుగా వుండాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తన పుట్టిన రోజు కు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటి చెప్పిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే అందరు తమ ఆధరాభిమానాలు భవిష్యత్తులోను అందించాలని ఆకాంక్షించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి,బిజెపి నాయకులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,చల్లపల్లి నరసింహ రెడ్డి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,బర్నేపల్లి రవికుమార్,ఓసూరి కిరణ్ కుమార్,పూల నాగరాజు,బోడెం రాజశేఖర్,జెకె వర్మ,సాయి శేఖర్ రెడ్డి,విద్యార్థులు,వారి తల్లి తండ్రులు డాక్టర్ సేతుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## కలకడ మండల వ్యవసాయ విస్తరణాధికారి ఆకస్మిక మృతి



**కలకడ,మేజర్‌న్యూస్ :** కలకడ మండలం వ్యవసాయ విస్తరణ అధికారి కోనేటి శ్రవణ్ కుమార్ ఆకస్మిక మృతి చెందారు. అతని ఆరోగ్య పరిస్థితి బాగో లేక కాలేయ వ్యాధితో బాధపడుతూ 12వ తేదీ ఉదయం ఆకస్మిక మృతి చెందారు. వారి తండ్రి కోనేటి పరశు రాం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంగా ఉపాధ్యాయులుగా, ప్రాచుర్యం పొందారు. వారి కుమారుడు అయి నటు వంటి కోనేటి శ్రవణ్ కుమార్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో అత్యున్నతమై నటు వంటి విధులు నిర్వహిస్తూ స్వర్గస్తులైనటువంటి సందర్భంలో వైయస్సార్సీపి ఎస్టి వైయస్సార్సీపి మండల అధ్యక్షులు కాలనీ చిన్న, ఆర్ జి ఎస్, జిల్లా ఉపాధ్యక్షులు, దండి మోహన్, ఏపీ ఎమ్మార్పియస్ పీలేరు నియోజకవర్గ, ఉపాధ్యక్షులు సద్దల రామచంద్ర భావోద్వేగానికి గురయ్యారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ జాతి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటు వంటి కోనేటి పరశురాం కుమారుడైనటువంటి శ్రవణ్ కుమార్ ఆకస్మిక మృతి చెందడం ఎస్టీ జాతి అభ్యున్నతికి తీవ్ర బాధాకరమైని విషయమని ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ వాపో యారు.వారికివారికుటుంబానికిఆత్మ శాంతించాలని కోరారు, ఈ కార్యక్ర మంలోఎక్స్ఛేంజ్ కానిస్టేబుల్ శివప్రసాద్, ఆర్టీసీ మల్లికార్జున, సాయికుమార్, ఎస్ టి,ఎస్ సి,యూనియన్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాయ్ పూలే ప్రిన్సిపాల్‌గా ఫకురున్నిసా



**పీలేరు మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రిన్సిపాల్‌గా షేక్ ఫకురున్నిసా శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థు లకుసేవ చేయాలనే ముఖ్య ఉద్దేశం తోనే తాను ప్రిన్సిపల్‌గా వచ్చినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలుఅందించాలని సిబ్బంది తల్లి దండ్రులు ప్రజలను కోరారు.గత ఆరేళ్లుగా పీజీటీగా,జూనియర్ లెక్చరర్‌గా సేవలందించిన ప్రిన్సిపాల్‌ఫకురున్నిసా ఎమ్మెస్సీమ్యాథ్స్,ఎమ్మెస్సీఐటీతోపాటుఎంటెక్ పూర్తి చేశారు.ఉద్యోగంలో చేరక ముందుఐఐటిజెఈఈవిద్యార్థులకుమ్యాథ్స్‌లో ప్రత్యేకశిక్షణ కూడా ఇచ్చేవారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన కోడూరు విద్యార్థి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ తరపునఈ నెల 10,11,12 వ తేదిలలో బాపట్ల జిల్లా పెటూరులో 69 ఎస్ జి ఎఫ్ ( స్కూల్ గేమ్ ఫెడరేషన్) స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో కడప జిల్లా ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ టి సోహిత యు-14 38 విభాగంలో టైక్వాండ పోటీల్లో బంగారు పతకం సాధించింది అంతేకాకుండా నంవంబర్ లోజరిగే జాతియ స్థాయి పోటీలకు ఎంపిక అయిం దని కోచ్ ఎస్కే మౌలా తెలిపారు.

## మేకపాటి వారి పెండ్లి రిసెప్షన్ కు హాజరైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన శ్రీ తులసీఎడ్యుకేషనల్అకాడమీకరెస్పాండెంట్ తులసి మేకపాటి, నాగేశ్వర రావు సన్నపనేని కుమారుడు భరద్వాజ్, లాస్య వివాహ రిసెప్షన్ రైల్వే కోడూరు చిట్వేల్‌రోడ్‌లోని విజయ కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించారు .ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీ మణిముక్కావరలక్ష్మిహాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలు కార్యకర్తలు తదితరులు భారీస్థాయిలో పాల్గొన్నారు.



# రైల్వేకోడూరులో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన

### - మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు:మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధినేత వైస్ జగన్ మోహనరెడ్డి ఆదేశాల మేరకు కోడూరు లోని ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర వ్యాప్తంగా కూటిర పరిశ్రమలగా నారవారి నకిలీ మధ్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టి నినాదలు చేస్తూ ఉండగా పుల్లంపేట మండలంలో కల్తీ మద్యం తాగి వారం రోజులుగా ఆసుపత్రిలో చూపించికొని సుమారు 7లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన కూడా నారా వారి కల్తీ మధ్యానికి బలిఅయి చనిపోయిన వ్యక్తి లైవ్‌లోఫోటోలు వీడియోలు చూపించిన పుల్లంపేట ఎంపీపీముద్దా బాబుల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అనంతరం ఎక్సైజ్ సీఐ కి వినతిపత్రం అందచేసిన అనంతరం పత్రిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి,ప్రజల ప్రాణాలు కాపాడాలి. నకిలీ మద్యం దందాపై సీబీఐతో దర్యాప్తు జరిగేలా చూడాలని రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన నకిలీ మద్యం తయారీ, సరఫరా చూస్తే చాలా ఆందోళన కలుగుతోంది. యథేచ్ఛగా సాగుతున్న ఈ దందా మూలాలు రాష్ట్రంలో పలు చోట్ల కనిపిస్తున్నాయి. కేవలం స్పిరిట్, రసాయనాలతో తయారు చేసిన నకిలీ మద్యాన్ని పాపులర్ బ్రాండ్లను తలపించేలా బాటిళ్లపై నకిలీ లేబుల్స్ అంటించి సరఫరా చేస్తున్నారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం, స్పిరిట్, వేల సంఖ్యలో మద్యం బాటిళ్లు, మూతలు, కుటీర పరిశ్రమను తలపించే స్థాయిలో మద్యం తయారీ యంత్రాలు మీ శాఖ తనిఖీల్లో బయటపడ్డాయనిగత ప్రభుత్వంలో పారదర్శకంగాలిక్కర్‌విధానంఅమలైంది. ప్రభుత్వం స్వయంగా మద్యం దుకాణాలు నడిపింది. మద్యం విక్రయ వేళలు తగ్గించడమే కాకుండా, షాప్‌లను దాదాపు మూడో వంతు తగ్గించడం జరిగింది. పర్మిట్‌రూమ్‌లతో పాటు, బెల్టుషాప్‌లను పూర్తిగా రద్దు చేశామనిటీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే గత ప్రభుత్వ మద్యం విధానాలు రద్దు చేశారు.వైన్‌షాప్‌లుపెంచడమేకాకుండా, ప్రైవేటు వారికి అప్పగించారు. పర్మిట్‌రూమ్‌లను అను మతించారు. అన్ని చోట్లా బెల్టుషాప్‌లుఏర్పాట య్యాయి.వేలంపాటలు నిర్వహి ంచి వాటిని కేటాయించారు. కేవలం కూటమి పెద్దలు, ఆయా పార్టీల నేతల చేతుల్లోకి అవన్నీ వెళ్లిపోయాయి. అలా ఒక మద్యం మాఫియా తయారైందని అన్నారు నకిలీ మద్యంపై తక్షణమే సీబీఐ దర్యాప్తు జరిపి నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలుచెప్పటి. మద్యం షాప్‌లను మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలి. అలాగే మద్యం



విక్రయ వేళలు తగ్గించాలని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజ కవర్గం ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుఅన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్య క్షుడు తల్లెం భరతకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నందా బాల, ఉప సర్పంచ్ మాదినేని వెంకట్ రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర,జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, పట్టణఅధ్యక్షుడుసిహెచ్ రమేష్, జడ్పీటీసీ రత్నమ్మ, రాంనాథ,విజయకుమార్ రెడ్డి, సర్పంచలు శివయ్య,చెంగల్‌రెడ్డి,హరికృష్ణరెడ్డి,అర్వీ రమణ, ప్రతాప్‌రెడ్డి, రఫీ,రామకృష్ణ, ముస్తాక్, మురే శంకర్ రెడ్డి,నియోజకవర్గంమహిళాఅధ్యక్షురాలు నారా యణమ్మ,ఎక్స్‌జడ్పీటీసీరాజేశ్వరమ్మ,ఎంపీ టీసీ పుష్పలత,బండారుమల్లికార్జున,రౌఫ్, అరుణ మ్మ, సతీష్‌రెడ్డి,ఎక్స్‌ఎంపీటీసీబత్తినఆనందయ్య యాదవ్, దమ్మురఘు,సుబ్బారాయుడు, డీవీరమణ, సిద్దయ్య, కరీముల్లా,కోప్పలశంకరయ్య,రాజారావు, మహి ళలు,కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.






# ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరించిన కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ కార్యకర్తలు 5,000 సంతకాలు సేకరించి అందజేస్తున్న ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో 'ఓటు చోరీ' మరియు 'బూత్ క్యాప్చరింగ్' (గద్దిచో డో) వంటి అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజల నుండి సేకరించిన 5,000 సంతకాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి అంద జేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్. శాంతయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గోశాల దేవి తన బృందంతో కలసి మండల స్థాయిలో నిర్వహించిన విజయ వంతమైన



సంతకాలసేకరణకార్యక్రమంఇది. ప్రజలు ఉత్సా హంగా పాల్గొని ఓటు చోరీ, బూత్ క్యాప్చరింగ్ తొలగించాలని మొరపెట్టుకు న్నారు.సేకరించిన 5,000 సంతకాలు కాగితాలను (ఏఐసీసీ) కో ఇన్చార్జ్ గణేష్ కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ లతో పాటు కన్వీనర్ ఎన్. శాంతయ్య అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.

# జీఎస్టీ వల్ల నిరుపేద, మధ్యతరగతి వారికి ఒరిగిందేమీ లేదు

### కామ్రేడ్ పండు గోలమణి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోల మణి కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు మండల కార్యదర్శి కామ్రేడ్ దార్ల రాజశేఖర్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఫైజర్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన సందర్భంగా పండు గోల మణి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలు అధికారంలోకి వచ్చిన కాలంలో జిఎస్టి తగ్గింపు అమలుపరచడం న్యాయ మేనని దీనిని అభినందిస్తున్నా విషయమేనని, కానీ ఈ జీఎస్టీ తగ్గింపు వల్ల బడుగు, బలహీన వర్గాల కు చెందిన పేద, మధ్య తరగతి వాళ్లకు ఒరిగిందేమీ లేదని పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలకు చెందిన టాటా బిల్లా, అంబానీల కు చెందిన వారి కోసమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో బిజెపి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, విద్య, వ్యాపార రంగాలకు చెందినవారికి రాష్ట్రంలో సూపర్ గిఫ్ట్ పేరుతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. అంతేకాకుండా నిరుపేదలకు చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పనులు చూపించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పూర్తిగాఈరాష్ట్రంలోనీరు కార్చే పద్ధతుల్లో వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఉద్యమాలతో తగినబుద్ధి చెప్తామన్నారు. నిరు పేదలు అనునిత్యం వాడుతున్న డీజల్, పెట్రోల్, వంటగ్యాసుతోపాటు,




నిత్యవసర సరుకుల ధరలపై జిఎస్టి తగ్గిస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తగ్గించిన జిఎస్టి కేవలం సాఫ్ట్వేర్ కంపెనీల వారికి ఉపయోగపడు తుందని దీనివల్ల నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని, జీఎస్టీ తగ్గింపు పై సంకలు తట్టుకుంటున్న ఎన్డీఏ కూటమి మంత్రులు ఎమ్మెల్యేలకు తగిన బుద్ధి చెప్పే రీతిలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు హెచ్చరించారు.



## మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులచే టబులూ మొబైల్ యాప్ ప్రారంభం

**- యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,మదనపల్లె డీమ్డ్ యూనివర్సిటీ నందు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న షేక్ ఇమ్రాన్ (సైబర్ సెక్యూరిటీ),జి.తనూజ్ (ఈసిఈ),ఎస్.చైతన్య (మెకానికల్),బి.నవీన్ కుమార్ (సి.ఎస్.టి) మరియు మూడవ సంవత్సరం ఈసిఈ చదువుతున్న పి.అహమ్మద్ అఫ్ఫహాన్,సయ్యద్ జునైద్ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి భోజన సంస్కృతిలో కొత్త మార్పులకు దారి తీస్తూ టబులూ అనే మొబైల్ యాప్ ప్రారంభించినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ యాప్ ద్వారా వినియోగదారుల సమీపంలోని రెస్టారెంట్‌లను ఎంపిక చేసుకొని ముందుగానే టేబుల్ బుక్ చేసుకోవచ్చు.తద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతోపాటు కస్టమర్ అనుభవం మరింత మెరుగవుతుంది. టబులూ యాప్ అనేక ప్రముఖ రెస్టారెంట్ వ్యాపారాలతో టై-అప్ చేసుకొని వారికీ డిజిటల్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అందజేస్తోంది.దీని ద్వారా రెస్టారెంట్ యజమానులు తమ బుకింగ్‌లు,ఆర్డర్‌లు,కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌ను సులభంగా నిర్వహించుకోగలరు.అధునాతన టెక్నాలజీ,సురక్షిత చెల్లింపులు,యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ వంటి లక్షణాలతో టబులూ యాప్ వినియోగ దారులకు నూతన అనుభవాన్ని అందించనుంది.త్వరలోనే ఇది ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులోకి రానుందని యాప్ తయారు చేసిన విద్యార్థులు తెలిపారు.ఈ డిజిటల్ యాప్ ను తయారు చేయడానికి డాక్టర్ చొక్కనాథన్,డాక్టర్ రాజశేఖరన్,డాక్టర్ గంగా దేవి,డాక్టర్ జి.నాగశ్వేత,పి.రిజవ్వాన్ సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఈఈఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి కుమార్,డాక్టర్ పి.రామనాథన్,డాక్టర్ కే.దినేష్ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు ఒక వరం

**-ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కాసాయి వికాస్ రెడ్డి**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన బత్న హేమలతకు 67 వేల113 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి స్వగృహం నందు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం అండగా ఉండటం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి  సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు చేయూత అందిస్తున్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వం సహాయం చేరేలా కృషి చేస్తున్నాం అన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి  మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల ఆరోగ్య భద్రతకు ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఈ సహాయం బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం ఆర్థిక బలాన్ని అందిస్తుంది అని తెలిపారు.  కూటమి నేతలుతో పాటు మైనార్టీ నాయకులు జుబేర్, నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం కార్యకర్తలు భారీ ఎత్తున  పాల్గొన్నారు.

## తగ్గిన పన్నులు ప్రతి అంగడి అమలు చేయాలి

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం కేంద్రం లోని ఎంపీడీవో సభాభవనం నందు ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం తగ్గిన పన్నుల కార్యరూపం దాల్చే విధానం పై చర్చా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పన్నుల తగ్గింపు తప్పని సరిగా మండలంలో అమలు అయ్యే విధంగా చేయాలని తెలిపారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం తీసుకొని వచ్చిన విధానం లో ఎవరు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం లో వెనకడుగు వేసేది లేదని అన్నారు. దీనికి ప్రతి దుకాణం దారులు వారి వంతు కృషి చేయాలి అని అన్నారు. అలాగే కొంత మంది వక్తలు కూడా తగిన పన్నులు(జి ఎస్ టి) వలన సామాన్య ప్రజల కొంత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్



అమరేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, సి హచ్ ఓ వెంకట నారాయణ, నందలూరు సర్పంచ్ మొడపోతుల రాము, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు, పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వారధి డాక్టర్ ఎన్.సేతు

**- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలకు ఆయన  ఆదర్శం**
**- కొనియాడిన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రముఖ విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు అండగా నిలుస్తున్నారు.విద్యా ప్రదాతగా ఆయన సేవలు అమోఘం.ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి సూచించారు.సోమవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని మదనపల్లి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి,జనసేన,బిజెపి,వైసిపిప్రజా సంఘాలు,కుల సంఘాలు విజయభారతి విద్యాసంస్థకు చేరుకున్నారు. పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్లుతినిపించి శాలువాలతో సన్మానించారు. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో భారీగా బాణాసంచా పేల్చారు.డాక్టర్ సేతు కుటుంబ సభ్యులకు సర్పంచ్ చలపతి గజమాలతోపాటు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.కేక్ కట్‌చేసి తినిపించారు.ఆప్యాయంగా  డాక్టర్ సేతును హత్తుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ప్రధాన ఆకర్షణంగా నిలిచింది.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ మృదు స్వభావి,స్నేహశీలి,నిగర్వి నిరాడంబరం కలిగిన వ్యక్తిత్వం ఆయనకు సొంతమన్నారు.ప్రతి ఒక్కరిని తన చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించడం అందర్నీ ఆకట్టుకుంటుందన్నారు. ఎంతోమందికి ఉచితంగా విద్యను అందిస్తున్నారు.ఇటువంటి విద్యా ప్రదాత రాష్ట్రవ్యాప్తంగా ఎవరు లేరనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.కులాలకు,మతాలకు,రాజకీయ నాయకులకు అతీతంగా సేవలను కొనసాగిస్తూ అందరి ఆత్మీయుడుగా పేరుపొందారన్నారు. భవిష్యత్తులో ఆయనకు ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తవారిపల్లి సర్పంచ్ మహేష్ బాబు,వలసపల్లి గువ్వల నాగరాజు రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,ప్రముఖ ఎన్నారై మాధవరెడ్డి,వైయస్సార్టీయఫ్ జిల్లా అధ్యక్షుడు డి.మోహన్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు వాసు,బివైఎస్ నాయకులు పునీత్,జిలాని భాష,చిరు,ఆది,ఇమ్రాన్,శీనా నాయక్,బుల్లెట్ షఫీ,దేగల రామ్మూర్తి,కురవంక నారాయణ,ఉప సర్పంచ్ నాగరాజ,మాజీ రైల్వే రమణా నాయుడు,సోము, పనసమాకులపల్లి చలపతి,మనోహర నాయుడు,మాబు,బాబా మస్తాన్,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనది

**-ఉపాధ్యాయుల నియామకంపై ప్రజల హర్షం**



**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు సి హెచ్ ఎస్ సేవ సంస్థ తరఫున గాడి ఇంతియాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా సేవ ధ్యేయంతో మండలానికి వచ్చిన ఉపాధ్యాయులు గ్రామీణ విద్యా ప్రగతికి మార్గదర్శకులవుతారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. 400 సంవత్సరాల చరిత్ర గల పురాతన కట్టడాలు, వేమన లాంటి మహానుభావుల వెలసిన ప్రాంతం, సామరస్యానికి ప్రతీక, గ్రామీణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు మా చిట్వేలి మండలం ఇలాంటి ప్రాంతానికి సేవలందించడానికి రావడం  నిజంగా గర్వకారణం  జ్ఞానం అనేది దీపంతో మా ప్రాంతంలోని విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి వచ్చిన గురువులందరికీ మరొక్కసారి  నమస్సుమాంజలు తెలియజేస్తూ, విలువలతో కూడిన విద్యను అందించి సమాజంలో ఆదర్శంగా నిలుస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సంస్థ సభ్యులు, చిట్వేలి మండలం విద్యా పరంగా విశిష్టత సాధించిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల్లో సహజ ప్రతిభ, కృషి, నేర్చుకునే ఆసక్తి ఉన్నదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఉత్సాహం, సేవాభావం కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, పాఠశాల భవనాల మరమ్మతులు, విద్యార్థుల అవసరాలపట్ల సహకారం అందించేందుకు సి హెచ్ ఎస్ సేవ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని కూడా వెల్లడించారు.సంస్థ ప్రతినిధులు “విద్యే భవిష్యత్‌కు బలమైన పునాది” అనే నినాదంతో ఉపాధ్యాయులందరికీ విజయపథంలో అడుగులు వేయాలని ఆకాంక్షించారు. మండలంలో టీచర్ల భర్తీ కోసం కృషిచేసిన నాయకులకు అధికారులకు తల్లిదండ్రుల తరఫున స్థానిక ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఈశ్వరయ్య, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు షేక్ కాలేశా నారాయణరెడ్డి నూతన ఉపాధ్యాయులు సిఆర్పిలు, సిహెచ్‌ఎస్ సేవా సంస్థ ప్రతినిధి గాడి ఇంతియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**-పోలీసు అధికారులను ఆదేశించిన అదనపు ఎస్పీ వెంకటాద్రి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు ఏమాత్రం అలసత్వం వహించరాదని, చట్ట పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి  పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ  ధీరజ్ కునుబిల్లి  ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి  జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, తక్షణమే విచారణ జరిపి, చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిచ్చి, వేగంగా సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తా మని అదనపు ఎస్పీ  హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రానికి రాలేకపోయిన ప్రజలు తమ ఫిర్యాదులను దగ్గరలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా ఇవ్వవచ్చని సూచించారు. ఆయా కార్యాలయాల్లో స్వీకరించిన ఫిర్యాదులను కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక’ ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో న్యాయం అందించడం జరుగుతుందని అదనపు ఎస్పీ వెంకటాద్రి  స్పష్టం చేశారు.





## ఎడవల్లి సుజితకు చమర్తి ఘన నివాళులు

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం ములక్కాయలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహా రాజు సతీమణి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం ఆమె మరణించగా ఆమె మరణ వార్త గ్రామస్తుల ద్వారా తెలుసుకొని సోమవారం ఆ గ్రామానికి చేరుకొని ఎడవల్లి సుజిత పార్థివదేహానికి పూలమాలవేసి రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఆరోగ్యంగా తొందరగా కోలుకొని ఇంటికి వస్తాదనుకున్న కుటుంబ సభ్యులు ఎంతో ఆశగా ఎదురు చూస్తుండగా ఆమె మరణ వార్త విని కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెంది ఉంటారు. కానీ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి గుండె నిబ్బరంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లబ్ధిదారులు జీఎస్టీపై రాయితీని వినియోగించుకోండి.. : ఎంపీడీవో హరి నారాయణ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీఓ హరి నారాయణ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన పొంది లబ్ధిపొందాలని ఎంపీడీవో సూపర్ జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత నెల 22వ తేదీన ప్రభుత్వం జీఎస్టీ పై రాయితీ ప్రకటించిందని రాయితీ ప్రకటించిన వస్తువులను ఆయన వివరించారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయం నుండి బస్టాండ్ వరకు సూపర్ జీఎస్టీపై ఇంటింటా కరపత్రాలు పంచుతూ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ సహాయ అధికారి శివ ప్రసాద్, మరియు ఈఓపిఆర్డి మోహన ప్రతాప్, పంచాయితీ కార్యదర్శిలు సచివాలయ,వాణిజ్య విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా వెంకటసుబ్బారెడ్డి బాధ్యతల స్వీకరణ

**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా వెంకటసుబ్బారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చింతకొమ్మదిన్నె మండలం



డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ పదోన్నతిపై సంబేపల్లి ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. సంబేపల్లి ఎంపీడీవో గా పనిచేసిన రామచంద్రకు కుప్పం డిడిఓగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట సుబ్బా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరి ష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతి నిధులు అభివృద్ధి కొరకు సహకరించాలన్నారు.





# అట్టహాసంగా పొతుగుంట ప్రమాణ స్వీకారం

### - ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న వైద్యాఆరోగ్యశాఖ మంత్రి, ప్రముఖులు

**రాజంపేట మేజర్ న్యూస్:** శ్రీశైలం లో కొలువైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం అట్ట హా సంగా నిర్వహించారు. సోమవారం ఆలయంలోని సమావేశ మందిరంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా పోతుగుంట రమేష్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నియమ నిబంధనలకు లోబడి నూతన ధర్మకర్తల మండలి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు కూటమి నేతలు పాల్గొన్నారు. నూతన చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ అవకాశం తనకు భగవంతుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ అభివృద్ధితోపాటు భక్తులకు అన్ని సౌకర్యాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు ఏఈఓ చంద్రశేఖర్ రెడ్డి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాతంగి పీఠాధిపతి రవీంద్ర స్వామి 20 సూత్రాల అమలు చైర్మన్ దినకర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మధుకర్ దయాకర్ రెడ్డి. పెద్ద ఎత్తున కూటమి నేతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు ను ఘనంగా సత్కరించారు.

# కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### -వెంకట్ రాజు పల్లె లోరాములు వారి పండుగ కనువిందుగా
### -భక్తులకు అన్న ప్రసాదం వితరణ



**చిట్వేలి మేజర్ న్యూస్:** శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయం అత్యంత సుందరంగా నిర్మించారు. చిట్వేలి మండల పరిధిలోని వెంకట్ రాజు పల్లి ,గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సీత రామ లక్ష్మణ హనుమాన్, విగ్రహాలతో పాటు నాగుల స్వామి అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరిగింది. సోమవారం, విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, సతీమణి వరలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విచ్చేసిన ముఖ్య అతిథులు పాల్గొని కైకర్యాలలో పాలుపంచుకున్నారు. ధ్వజస్తంభ స్థాపన కూడా జరిగింది. భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆ గ్రామ ప్రజలు ఏర్పాటు చేశారు. కుల మతాలకు అతీతంగా హిందూ ధర్మ ప్రకారం ఆధ్యాత్మిక చింతన నెలకొల్పే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో మూడు రోజులపాటు పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాలలో అందరినీ ఒకటిగా చేస్తాయని ఇటువంటి కార్యక్రమాల వల్ల ఐక్యత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో గ్రామాలలో జరగాలని ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన రావాలన్నారు. పట్టణాలకు పల్లెలు పట్టుకొమ్మలని ఆ పల్లెలో జరిగే పండుగ కన్నుల విందు అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాలను పెంపొందించుకోవడంతో పాటు మన సాంప్రదాయాలను



భావితరాలకు అందిస్తాయని పేర్కొన్నారు. గ్రామమంతా ఒకటే ఆడపడుచుల పలకరింపు సాంప్రదాయ దుస్తులతో గ్రామంలో ఇంతటి అహల్లాదకరమైన వాతావరణం తీసుకువచ్చిన ఆ గ్రామ ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు. మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామాలకు ఎప్పుడు మేము అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, ఎర్రజన్న గారి చలపతి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, మద్దూరి మన్మధ, పెద్దన్న గారి సాయి, బొంతల శివ నాగేశ్వరరావు, పురం సురేష్, పవన్ రాజు, మోడం చిరంజీవి, వెంకట్ రాజు పల్లి, గ్రామ పెద్దలు మహిళలు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. త



# కార్యాలయ సబార్డినేటర్ ఉద్యోగుల భద్రతకు కృషి

### -రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగభూషణం

**నందలూరు మేజర్ న్యూస్:** మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం పనిచేస్తున్న ఆఫీసు సబార్డినేటర్ ఉద్యోగులకు భద్రత కు మరియు వారీ సమస్యలపై కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగభూషణం తెలిపారు. ఆదివారం విజయ వాడ లోని మాకినేని బసవ పున్నమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన దశాబ్ద ఐక్య భవిష్యత్తు పోరాట బహిరంగ సభలో పాల్గొన్న ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర జె ఎ సి సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, హెచ్ ఆర్ పాలసి, ఉద్యోగుల భద్రత తదితర అంశాలను రాష్ట్ర ప్రభుత్వం నకు తెలుపుతమని అన్నారు. యూనియన్ ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా బహిరంగ సభలో అన్నమయ్య జిల్లా సబార్డినేటర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పూలతోట హరినాథ్ కు జ్ఞాపిక జె ఏ సి చైర్మన్ కాంతారావు, గౌరవ సభ్యులు నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కల్యాణి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.

# ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనది

### ఉపాధ్యాయుల నియామకం పై ప్రజల హర్షం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేలి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు సి హెచ్ ఎస్ సేవ సంస్థ తరఫున గాడి ఇంతియాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా సేవ ధ్యేయంతో మండలానికి వచ్చిన ఉపాధ్యాయులు గ్రామీణ విద్యా ప్రగతికి మార్గదర్శకులవుతారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. 400 సంవత్సరాల చరిత్ర గల పురాతన కట్టడాలు, వేమన లాంటి మహానుభావుల వెలసిన ప్రాంతం, సామరస్యానికి ప్రతీక, గ్రామీణ ప్రాంత సంస్కృతి సాంప్రదా యాలకు పుట్టినిల్లు మా చిట్వేలి మండలం ఇలాంటి ప్రాంతానికి సేవలందించడానికి రావడం నిజంగా గర్వకారణం జ్ఞానం అనేది దీపంతో మా ప్రాంతంలోని విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి వచ్చిన గురువులందరికీ మరొక్కసారి నమస్సుమాంజలు తెలియజేస్తూ, విలువలతో కూడిన విద్యను అందించి సమాజంలో ఆదర్శంగా నిలుస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంస్థ సభ్యులు, చిట్వేలి మండలం విద్యా పరంగా విశిష్టత సాధించిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల్లో సహజ ప్రతిభ, కృషి, నేర్చుకునే ఆసక్తి ఉన్నదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులఉత్సాహం, సేవాభావం కలిసివస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, పాఠశాల భవనాల మరమ్మతులు, విద్యార్థుల అవసరాలపట్ల సహకారం అందించేందుకు సి హెచ్ ఎస్ సేవ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని కూడా వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు "విద్యే భవిష్యత్‌కు బలమైన పునాది" అనే నినాదంతో ఉపాధ్యా యులందరికీ విజయపథంలో అడుగులువేయాలని ఆకాంక్షించారు. మండలంలో టీచర్ల భర్తీ కోసం కృషిచేసిననాయకులకు అధికారులకు తల్లిదండ్రుల తరఫున స్థానిక ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఈశ్వరయ్య, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు షేక్ కాలేశా నారాయణరెడ్డి నూతన ఉపాధ్యాయులు సిఆర్పిలు, సిహెచ్ఎస్ సేవా సంస్థ ప్రతినిధి గాడి ఇంతియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### పోలీసు అధికారులను ఆదేశించిన అదనపు ఎస్పీ వెంకటాద్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలోఅధికారులుఏమాత్రం అలసత్వం వహించరాదని, చట్ట పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతోనేరుగామాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలపైసంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, తక్షణమే విచారణ జరిపి, చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత నిచ్చి, వేగంగా సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రానికి రాలేకపోయిన ప్రజలు తమ ఫిర్యాదులను దగ్గరలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా ఇవ్వవచ్చని సూచించారు. ఆయా కార్యాలయాల్లో స్వీకరించిన ఫిర్యాదులను కూడా ప్రజా సమస్యలపరిష్కారవేదిక'ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో న్యాయం అందించడం జరుగుతుందనిఅదనపు ఎస్పీ వెంకటాద్రి స్పష్టం చేశారు.

# వయోవృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

- కాన్ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ వీరారావు డిమాండ్
- మదనపల్లెలో ఘనంగా జాతీయ వయోవృద్ధుల దినోత్సవం
- ఉత్తమ సీనియర్ సిటిజన్స్ అవార్డు గ్రహీత ఎన్.మునిగోపాలకృష్ణ దంపతులపై ప్రశంసలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని స్థానిక జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడ రేషన్ జాయింట్ సెక్రటరీ వీరారావు హజరయ్యారు. ఈ సమావేశంలో కార్యదర్శి నివేదికను ఎన్.వి. నాయుడు చదివి వినిపించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముని రత్నమయ్య,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు జగన్మోహన్,మహిళా ప్రతినిధి సరస్వతిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే అతిథులుగా వెలుగు సంస్థ కన్వీనర్ భాగ్యలక్ష్మి,గీత వెలుగు సంస్థ ద్వారా ఆనంద వృద్ధాశ్రమము నుండి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆనందన్,సంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి,బేబి వైష్ణవి,రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ పరందామగౌడలు హజరయ్యారు. వీరందరిని శాలువాలు, పూలమాలలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ సినియర్ సిటిజన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతులను జాతీయ జాయింట్ సెక్రటరి వీరారావు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వెంకట రంగారెడ్డి,మీరాబాయిలను సన్మానించారు. అలాగే ముఖ్య అతిథి జాతీయ సీనియర్ సిటిజన్స్ జాయింట్ సెక్రటరీ వీరారావును శాలువ,పూలమాల,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరారావు మాట్లాడుతూ రైల్వే రాయితీ పునరుద్ధ రించాలని,రాష్ట్ర ,జాతీయ స్థాయిలో ప్రత్యేక కమీషన్ లేదా ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని,2007 చట్టాన్ని సక్రమంగా అమలు పరచాలని కోరారు. డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ వృద్ధులపై వేదింపులు,ఆస్తి కోసం తల్లిదండ్రులపై దాడులు, హత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లైఫ్ టైమ్ ప్రివిలేజ్ మెంబర్ ధనలక్ష్మి,సరస్వతి,రాధికా బాయ్, మిరా బాయ్,నాగరాజు,నాగమణి,కృష్ణ కుమార్ ,ప్రొఫెసర్ శ్రీనివాసులు, పెన్షనర్స్ పార్టీ నాయకులు తిమ్మయ్య,సి. ఆర్. శ్రీనివాసులు,కేశవ రెడ్డిలు పాల్గొన్నారు. కాగా వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్క రించుకొని జరిగిన కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆశ్రయం పొందుతున్న చిన్నారి విద్యాభివృద్ధికి రూ.10 వేలను డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి దంపతులు బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ చేశారు.





# శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యురాలికి సత్కారం

**సిద్ధవటం మేజర్న్యూస్ :** శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యురాలుగా నియమితులైన పెనగలూరు హైమావతిని ప్రభుత్వ విప్ , కడప ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు సత్కరించారు బోర్డు సభ్య రాలుగా ఎంపికైన తర్వాత ఆమె తన భర్త పెనగలూరు శ్రీనివాసులతో కలసి ఎమ్మెల్యేను కలసి పుష్పగుచ్ఛం అందించారు ఈ సందర్భంగా వారు హైమావతిని సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు ఒక వరం

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కాసాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన బత్తు హేమలతకు 67 వేల113 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి స్వగృహం నందు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. అనంతరంఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం అండగా ఉండటం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలకు చేయూత అందిస్తున్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వం సహాయం చేరేలా కృషి చేస్తున్నాం అన్నారు. ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల ఆరోగ్య భద్రతకు ఆర్థిక స్థిరత్వానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. ఈ సహాయం బాధిత కుటుంబాలకు మానసిక ధైర్యం ఆర్థిక బలాన్ని అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలుతో పాటు మైనార్టీ నాయకులు జుబేర్, నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తగ్గిన పన్నులు ప్రతి అంగడి అమలు చేయాలి

### ఎంపీపీ మేడా విజయభాస్కర్



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం కేంద్రం లోని ఎంపీడీవో సభాభవనం నందు ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం తగ్గిన పన్నుల కార్యరూపం దాల్చే విధానం పై చర్చా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పన్నుల తగ్గింపు తప్పని సరిగా మండలంలో అమలు అయ్యే విధంగా చేయాలని తెలిపారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వం తీసుకొని వచ్చిన విధానం లో ఎవరు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం లో వెనకడుగు వేసేది లేదని అన్నారు. దీనికి ప్రతి దుకాణం దారులు వారి వంతు కృషి చేయాలి అని అన్నారు. అలాగే కొంత మంది వక్తలు కూడా తగిన పన్నులు(జి ఎస్ టి) వలన సామాన్య ప్రజల కొంత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి,డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, సిహెచ్ఓ వెంకట నారాయణ,నందలూరుసర్పంచ్ మొడపోతుల రాము, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ఘన స్వాగతం అందుకున్న కొత్త ఉపాధ్యాయులు..

**నందలూరు మేజర్న్యూస్:** 2025 మెగా డిఎస్సి ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల్లో ఘనంగా స్వాగతం లభించింది. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం కొత్త పాఠశాలల్లో ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఇందులో భాగంగా మండలంలోనినాగిరెడ్డిపల్లిజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్తగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇరువైపులా నిలుచుని కరతాళ ధ్వనులు చేస్తుండగా, స్కౌట్ విద్యార్థులు ఎదురు వెళ్లి స్వాగతం పలికి వేదికపైకి ఆహ్వానించారు. ఇంగ్లీషు ఉపాధ్యాయులుగా విచ్చేసిన కె.వి. సంపత్ పవన్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విచ్చేసిన డి. సురేష్ లకు పట్టు శాలువా, పూలమాల జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్, గీత, జ్యోతి ప్రియ, ప్రసాదరావు, రమణమ్మ, వెంకటరమణ, మస్తాన్, విజయకుమారి, గౌరీ, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, సుమలత, పెంచలయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అధ్వానంగా మారిన రోడ్లతో అవస్థలు పడుతున్న వాహనదారులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అధ్వానంగా మారిన రోడ్డులతో ప్రాణాలు పోతున్నాయి.దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తు వదిలి చర్యలు తీసుకోవాలని బివైయస్ నాయకులు కోరారు.మదనపల్లి పట్టణంలో ముఖ్యంగా చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే రోడ్ల దుస్థితిపై బహుజన యువసేన ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి - రామసముద్రం,మదనపల్లి - నిమ్మనపల్లి,బెంగళూరు మార్గాల రోడ్ల మరమ్మత్తులను తక్షణమే మొదలుపెట్టాలన్నారు.ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి.?రోడ్ల దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వం గుంతల లేని రోడ్లు,పాడైపోయిన రోడ్లను లేకుండా చేయడమే,తమ అజెండాగా ప్రజలకు హామీ ఇచ్చింది.కానీ,ఇప్పుడు రోడ్లన్నీ గుంతలమయమై,ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు, నాయకులు ప్రజల ప్రాణాలను లెక్కచేయడం లేదు.రోడ్ల మరమ్మత్తులను తక్షణమే మొదలు పెట్టాలని కోరారు.?ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి.?రోడ్ల దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.రోడ్ల మరమ్మత్తులపై తక్షణమే దృష్టి సారించాలి.నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోతే,బహుజన యువసేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పునీత్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు హరికృష్ణ,వినయ్ కుమార్,శశి కుమార్,సాయి,సాయి కిరణ్,కార్తీక్,లోకేష్,బ్రహ్మ,ఉమామహేశ్వర్, జగదీష్,మనీష్,సంతోష్,యోగి పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ నిధులను నవంబర్ నెలాఖరులోగా వినియోగించండి

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : వాటర్ షెడ్ ఏపీడీ లక్ష్మి నరసయ్య సోమవారం



పెద్దమండ్యం వాటర్ షెడ్ కార్యాలయం నందు వాటర్ షెడ్ సిబ్బందితో సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమండ్యం,కలిచెర్ల ప్రాజెక్టు ల యందు ఇంకా మిగులు ఉన్న మొత్తాన్ని నవంబర్ నెల ఆఖరుకు ఖర్చు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా వాటర్ షెడ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పీఓ రవీంద్రుడు,జేఈ మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మదనపల్లె,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు.ఈ సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లె పట్టణంలో జరిగింది.పోలీసుల కథనం మేరకు



పట్టణంలోని అమ్మచెరువు మిట్టకు చెందిన పవన్ కుమార్, పల్లవి దంపతుల కుమారుడు అజయ్ దేవ్ (19) ఫ్లిప్ కార్ట్ లో పనిచేస్తున్నాడు.రాత్రి ద్విచక్ర వాహనంలో ఇంటికి బయలుదేరాడు.అమ్మచెరువు మిట్ట సమీపంలో వాహనం అదుపు తప్పడంతో, బోల్తా పడి కింద పడ్డాడు.ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్దిరెడ్డి ఇంట సందడి చేసిన సుగుణ ఆంజనేయులు కుటుంబం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఇంట మదనపల్లె మునిసిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు కుటుంబ సభ్యులు సందడి చేశారు.సోమవారం సుగుణ ఆంజనేయులు నాయుడుతోపాటు దండాల రవిచంద్రా రెడ్డి,జన్నే సుబ్బయ్య నాయుడు,గణేష్ నాయుడు,శివశ్రీ నాయుడులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా సుగుణ ఆంజనేయులు మనువరాలిని ఎత్తుకుని సరదాగా గడిపారు.ఈ సందర్భంగా సుగుణ ఆంజనేయులు దంపతులు మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే విధానం పెద్దిరెడ్డి కుటుంబాన్ని చూసి నేర్చుకోవాలన్నారు.వారు మమ్మల్ని మా కుటుంబ సభ్యులను ఎంతో ఆప్యాయంగా పులకరించడమే ఇందుకు నిదర్శనమన్నారు.అధికారంలో ఉన్న అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని,వర్ధమాన రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ ఉందని కొనియాడారు.





# వయోవృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

**- కాన్ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ వీరారావు డిమాండ్**
**- మదనపల్లెలో ఘనంగా జాతీయ వయోవృద్ధుల దినోత్సవం**
**- ఉత్తమ సినియర్ సిటిజన్స్ అవార్డు గ్రహీత ఎన్.మునిగోపాలకృష్ణ దంపతులపై ప్రశంసలు**





మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని స్థానిక జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడ రేషన్ జాయింట్ సెక్రటరీ వీరారావు హజరయ్యారు.ఈ సమావేశంలో కార్యదర్శి నివేదికను ఎన్.వి.నాయుడు చదివి వినిపించారు.గౌరవ అధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు జగన్మోహన్, మహిళా ప్రతినిధి సరస్వతిల ఆధ్వర్యంలో నిర్వహించారు.అలాగే అతిథులుగా వెలుగు సంస్థ కన్వీనర్ భాగ్యలక్ష్మి,గీత వెలుగు సంస్థ ద్వారా ఆనంద వృద్ధాశ్రమము నుండి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆనందన్,సంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి,బేబి వైష్ణవి,రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ పరందామగౌడలు హజరయ్యారు.వీరందరిని శాలువాలు,పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ సినియర్ సిటిజన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,ధనలక్ష్మి దంపతులను జాతీయ జాయింట్ సెక్రటరి వీరారావు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా వెంకట రంగారెడ్డి,మీరాబాయిలను సన్మానించారు.అలాగే ముఖ్య అతిథి జాతీయ సీనియర్ సిటిజన్స్ జాయింట్ సెక్రటరీ వీరారావును శాలువ,పూలమాల,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వీరారావు మాట్లాడుతూ రైల్వే రాయితీ పునరుద్ధ రించాలని,రాష్ట్ర,జాతీయస్థాయిలో ప్రత్యేక కమీషన్ లేదా ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని,2007 చట్టాన్ని సక్రమంగా అమలు పరచాలని కోరారు.డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ వృద్ధులపై వేదింపులు,ఆస్తి కోసం తల్లిదండ్రులపై దాడులు,హత్యలను నివారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లైఫ్ టైమ్ ప్రివిలేజ్ మెంబర్ ధనలక్ష్మి,సరస్వతి,రాధికా బాయ్,మిరాబాయ్,నాగరాజు,నాగమణి,కృష్ణ కుమార్,ప్రొపెసర్ శ్రీనివాసులు, పెన్షనర్స్ పార్టీ నాయకులు తిమ్మయ్య,సి.ఆర్.శ్రీనివాసులు,కేశవ రెడ్డిలు పాల్గొన్నారు.కాగా వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్క రించుకొని జరిగిన కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆశ్రయం పొందు తున్న చిన్నారి విద్యాభివృద్ధికి రూ.10 వేలను డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతులు బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ చేశారు.

# కూటమి పాలనలో ఏరులై పారుతున్న కల్తీమద్యం

**- మదనపల్లిలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన**
**- నక్కలదిన్నె ఎక్సైజ్ కార్యాలయంలో వినతి**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నకిలీ మద్యం,ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మదనపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయం (టీచర్స్ కాలనీ బెంగళూరు రోడ్డు) నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సోమవారం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు షమీమ్ అస్లాం,మదనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మనుజా కిరణ్ రెడ్డి,పార్టీ అబ్జర్వర్ అనూష రెడ్డి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా బెంగుళూరు రోడ్డు నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం ఎక్సైజ్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని విమర్శించారు.దీనిపై రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్స్ పరిధిలో నిరసనలు తెలిపి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.నకిలీ మద్యంతో వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమని ఆందోళన వ్యక్తం చేశారు.తద్వారా వారికి అనేక రకాలుగా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థులకు టికెట్లు కేటాయించే సమయంలోనే వారు ప్రజలకు సేవ చేస్తారా చేయరా అని చూసి ఇవ్వకుండా ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని అవకాశం ఇస్తే నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమగా మార్చి మద్యపాన ప్రియుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితికి నేడు చేరుకుందన్నారు.ఈ విధానాన్ని వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.కల్తీ మధ్యాన్ని పూర్తి స్థాయిలో నిషేధం విదించే వరకు మరియు కల్తీ మద్యం తయారీలో బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం కొనసాగు తుందని ప్రకటించారు.గత ప్రభుత్వంలో మద్యపానం దశలవారి నియంత్రణకు శ్రీకారం చుట్టి,బెల్ట్ షాపులు లేకుండా చేయడంతోపాటు,అమ్మకాల సమయాన్ని నియంత్రించడం చేసిన అప్పటి ప్రతిపక్షమైన తెలుగుదేశం జనసేన పార్టీలు విమర్శలు గుప్పిచ్చి నేడు కల్తీ మద్యం తయారీతో వినియోగదారులు,మహిళల మానప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో నాయకులు దండు శేఖర్ రెడ్డి,జన్నే రాజేంద్ర నాయుడు,రఘునాథ్ రెడ్డి,ఆవుల మల్లికార్జున,వైస్ ఎంపిపి రమణ,సురేంద్ర,శారదా రెడ్డి,ఈశ్వర నాయక్,మల్లికార్జున రెడ్డి,రమణ,శరత్ రెడ్డి,మహేష్ బాబు,3వ వార్డు నూరుల్లా,నాగమణి,వినుతా భాయి,షమా,అమ్మాజాన్, లలితా రెడ్డి,పెద్దసంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

